క్లుప్తంగా

కలప స్వాధీనం



పలిమెల: మండలంలోని దమ్మూరు బీట్ పరిధిలో సుమారు రూ.30 వేల విలువ చేసే రెండు టేకు దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు బీట్ ఆఫీసర్ నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



మహదేవపూర్: మండలంలోని సూరారం గ్రామనికి చెందిన వేములవాడ రాంబాబు (37) అదృశ్యమైట్లు ఎస్సై రాజ్‌కుమార్ ఆదివారం తెలపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. 15 రోజులుగా రాంబాబు మతి స్థిమితం సరిగా లేక శనివారం ఉదయం ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. కాగా తిరిగిరాకపోవడంతో కుటుంబ సభ్యులు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్స వెల్లడించారు.

విశ్వకర్మలంతా ఐక్యంగా ఉండాలి



వాజేడు: విశ్వకర్మలంతా ఐక్యంగా ఉండాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రామ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కాకర్ల పూడి విక్రాంత్ అన్నారు. మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా ఐదు రంగుల (విశ్వకర్మల ఐదు కుటుంబాలకు ప్రతీకగా ఏర్పాటు చేసిన) జెండాను ఎగురవేశారు. విశ్వకర్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారితో పాటు విశ్వకర్మ నాయకులు మాట్లాడుతూ.. విశ్వకర్మల సమస్యల కోసం అందరు కలిసి నడవాలన్నారు. సమాజానికి సౌకర్యాలను సమకూర్చిన ప్రదాత విశ్వకర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, వడ్లూరి షణ్ముఖాచారి, కల్లూరి వినోద్, ములుక నూరి బాబు ఉన్నారు.

ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

ములుగు రూరల్: ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లాకేంద్రంలో అంబేడ్కర్ సెంటర్ వద్ద చిన్నారితో కేక్ కట్ చేయించి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. తొమ్మిదేళ్ల పాలనలో భారత దేశాన్ని విశ్వగురువుగా చూపిన ఘనంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీదేనని అన్నారు.

ఐటీడీఏ డీడీని బదిలీ చేయాలి

ఏటూరునాగారం: పలు ఆరోపణలను ఎదుర్కొంటున్న ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ పోచంను వెంటనే బదిలీ చేయాలని ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్నిబెల్లి గణేష్, జిల్లా అధ్యక్షుడు దబ్బగట్ల శ్రీకాంత్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఐటీడీఏ ఆవరణలో ఆయన మాట్లాడారు. గిరిజన విద్యను బలోపేతం చేయాల్సిన డీడీ స్థాయి అధికారి బాధ్యత లేకుండా మాట్లాడటం సరికాదన్నారు. ఇటీవల చిరుతపల్లికి చెందిన సర్పంచ్ నర్సింహమూర్తి తన గ్రామం పరిధిలో ఓ ఉపాధ్యాయుడిని ఇవ్వాలని డీడీని ప్రశ్నించినందుకు ఏటూరునాగారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడన్నారు. ఇలాంటి డీడీని ఎప్పుడు చూడలేదన్నారు. ఈ విషయంపై కలెక్టర్, ఐటీడీఏ పీఓ స్పందించి ఫిర్యాదును వెనక్కు తీసుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సమైక్యతా వేడుకలు

మల్హర్: మండలంలో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాడిచర్ల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు, ఆయా గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు.

కాళేశ్వరం: జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. కాళేశ్వరం పంచాయతీలో సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత, కాళేశ్వరం దేవస్థానంలో ఈఓ మహేష్, పీహెచ్‌సీలో డాక్టర్ సుష్మితలు జాతీయ జెండాలు ఆవిష్కరించారు.

కాటారం: తెలంగాణ జాతీయ సమైక్యతా వేడుకను మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఎంపీడీఓ శంకర్‌నాయక్, ఎంపీఓ ఉపేంద్రయ్య, ఎంపీటీసీ మహేశ్ రవీందర్‌రావు, సీనియర్ అసిస్టెంట్ విద్యానాథ్, టైపిస్ట్ రవిశంకర్ పాల్గొన్నారు.

మహదేవపూర్: మండల కేంద్రంలో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకోని ఎంపీపీ రాణిబాయి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీంద్రనాథ్, తహసీల్దార్ లక్ష్మి రాజయ్య, ఏఈఎం రవీందర్ పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శ్రీపతిబాపు జాతీయ జెండను ఆవిష్కరించారు. ఉప సర్పంచ్ సల్మన్ ఖాన్, కడర్ల శంకర్, పోత రామకృష్ణ, మహేష్, లక్ష్మన్, కార్యదర్శి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పలిమెల: జాతీయ సమైక్యతా వేడుకలు ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీటీసీ దందర కల్యాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి, తహసీల్దార్ స్రవంతి, ఏపీఎం రవికుమార్, మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

టేకుమట్ల: జాతీయ సమైక్యతా వేడుకలను మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి జెండావిష్కరణ చేసి స్వీట్లు పంచారు. అధికారులు, తదితరులు ఉన్నారు.



మల్హర్: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ మల్హల్‌రావు



కాళేశ్వరం: పీహెచ్‌సీలో జెండా ఆవిష్కరిస్తున్న డాక్టర్ సుష్మిత



మల్హర్: తహసీల్దార్ కార్యాలయంలో..



కాళేశ్వరం దేవస్థానం కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఈఓ మహేష్



టేకుమట్లలో..



మహదేవపూర్: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రాణిబాయి



మహదేవపూర్: జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచ్



పలిమెలలో..



కాటారం: జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ సమ్మయ్య

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



విగ్రహాలను పంపిణీ చేస్తున్న విద్యార్థులు

మహదేవపూర్: మండల కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో వినాయక చవితి సందర్భంగా ఆదివారం విద్యార్థులు మట్టి వినాయకులను తయారు చేసి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుడల కృష్ణ ముర్తి, ప్రధానోపాధ్యాయుడు జగన్ మోహనచారి, ఆరెందుల అంకన్న, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు దేవరావు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక



నియామక పత్రం అందజేస్తున్న హరీశ్‌రెడ్డి

మల్హర్: భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని తాడిచర్ల గ్రామంలో ఆదివారం భారత జాగృతి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీని ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడిగా గిట్ల మల్లారెడ్డి, బీజేవైఎఫ్ మండల అధ్యక్షుడిగా మేక సంజుయాదవ్, బీజేఎస్ఎఫ్ మండల అధ్యక్షుడిగా పులిగంటి ప్రణీత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు వెన్నంపల్లి మహేష్, ఎలుబాక సూజత, బీజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చీకటి గణేష్, బీఆర్‌ఎస్ నాయకులు గోనే శ్రీనివాసరావు, తాజొద్దీన్, అయ్యూబ్‌ఖాన్, నర్సయ్య, రాజమణి, చంద్రకళ, రామన్న, రఘువరన్, గణేష్, సందీప్, వంశీ, సాయికుమార్, శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న యాదవ సంఘం నాయకులు

చిట్యాల: యాదవుల కోసం మండల కేంద్రంలో మూడు గుంటల స్థలంతో పాటు, యాదవ కమ్యూనిటీ హాలు నిర్మాణం కోసం రూ.10లక్షల నిధులను కేటాయించారు. దీంతో ఆదివారం మండల కేంద్రంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చిత్రపటాలకు జెడ్పీటీసీ గొర్రె సాగర్ ఆధ్వర్యంలో మండల యాదవ సంఘం నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు కాట్రేవుల కుమార్, మర్రి నరేష్, బుట్టి ఉపేందర్ పాల్గొన్నారు.

విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



యజ్ఞ మహోత్సవంలో విశ్వకర్మలు

కాటారం: మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి కల్యాణ మండపంలో సకల చరాచర సృష్టికర్త శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ మహాయజ్ఞ మహోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ కులస్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. విశ్వకర్మ పతావిష్కరణ చేసి అన్నదాన కార్యక్రమం చేశారు. సన్నాయి మంగళవాయిద్యాల నడుమ మండల కేంద్రంలో భగవాన్ శోభయాత్ర నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున హారతీలు పడుతూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ మండల అధ్యక్షుడు వంగళ దేవేంద్రాచారి, వంగళ జనార్ధన్, మహిళలు పాల్గొన్నారు.

బహుమతుల అందజేత



డ్రా తీస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రం సుభాష్ కాలనీలోని సుమంగళి సారీస్‌సెంటర్ యాజమాన్యం రూ.2000ల కొనుగోలుపై ఒక ఫ్రీ గిఫ్ట్ కూపన్ ప్రకటించి అమ్మకాలు నిర్వహించారు. కాగా, ఆదివారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా డ్రా తీశారు. డ్రాలోని విజేతలకు సారీ సెంటర్ యాజమాని భాస్కారి సుధాకర్‌తో కలిసి ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణిసిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, స్థానిక కౌన్సిలర్ మురళిదర్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు బాలురాజు, నర్సింహాచారి, మచ్చ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విమోచన దినోత్సవం



భూపాలపల్లి రూరల్: జెండా ఆవిష్కరణలో కీర్తిరెడ్డి

చిట్యాల: మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండావిష్కరణ చేసి, స్వీట్లు పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్‌లో బీజేపీ అధికారంలోకి రాగానే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రఘు, రాజేందర్, శ్రీనివాస్, శ్రీకాంత్, మణికుమార్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

కాటారం: మండల కేంద్రంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో వేరు వేరుగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఇరు పార్టీల నాయకులు అంబేడ్కర్ కూడలిలో జాతీయ జెండాను ఎగరవేసి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీ ఉద్యమం సమయంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుతామని తెలిపి అధికారంలోకి రాగానే మరిచిపోయిందని ఆరోపించారు. ఎంఐఎం పార్టీ మెప్పు కోసం తెలంగాణ విలీన దినోత్సవం జరుపుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, బీజేపీ జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, యువ మోర్చ ప్రధాన కార్యదర్శి పాగె రంజిత్, ప్రధాన కార్యదర్శులు పూసాల రాజేంద్రప్రసాద్, గంట అంకయ్య, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, పట్టణ అధ్యక్షుడు పసుల మొగిలి, టీపీసీసీ మహిళా కార్యదర్శి ఆంగోతు సుగుణ, ఎంపీటీసీ మహేశ్ రవీందర్‌రావు, చీమల రాజు, కొట్టె శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ కీర్తిరెడ్డి జిల్లా అధ్యక్షుడు యుగేందర్‌తో కలిసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం కీర్తిరెడ్డి మాట్లాడుతూ.. రజాకారులు కబంధ హస్తాల కింద నలిగిపోతున్న ప్రజల సమస్యలను తెలుసుకున్న సర్దార్ వల్లభాయ్ పటేల్ మిలటరీ బలగాలను పంపి రజాకారులను ఓడించి భారతదేశంలో తెలంగాణ రాష్ట్రంతో పాటు కర్ణాటక మహారాష్ట్ర లోని కొన్ని జిల్లాలకు విముక్తి కల్పించారన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా దేశంలోని కులవృత్తులందరికీ ఆర్థిక సాయం అందించే విధంగా విశ్వకర్మ యోజన పథకాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టాడని తద్వారా దేశంలో కులవృత్తి చేసుకునే వారికి రూ.3 లక్షల రూపాయల రుణం అందిస్తారన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో మోడీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కాటారం: విమోచన దినోత్సవంలో నాయకులు



చిట్యాలలో..

కొనసాగుతున్న దీక్ష

ములుగు: తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ సమగ్రశిక్ష ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష 14వ రోజుకు చేరుకుంది. ఆదివారం ఉద్యోగులు పానీపూరి అమ్ముతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. మద్దతుగా హాజయిన ఎస్టీయూ మండల ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. సమగ్రశిక్ష ఉద్యోగులపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, వేతన స్కేల్‌ను అమలు చేయాలని కోరారు. టీపీఆర్టీయూ అధ్యక్షురాలు జ్యోతి, ప్రధాన కార్యదర్శి రవి, మండల అధ్యక్షుడు నటరాజ్, రాష్ట్ర కార్యదర్శి రామన్న పాల్గొని సంఘీభావం తెలిపారు. అలాగే పీఆర్టీయూ మండల అధ్యక్షుడు కంచు ప్రభాకర్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లా భాస్కర్ రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, విష్ణు ఉన్నారు.

పొదెం కృష్ణ ప్రసాద్‌కు ఘన సన్మానం



అభినందిస్తున్న లక్ష్మణ్‌బాబు, బడే నాగజ్యోతి

ములుగు: కన్నాయిగూడెం స్కూల్ అసిస్టెంట్ పొదెం కృష్ణ ప్రసాద్ స్వచ్ఛంద పదవీ విరమణ సభను ఆదివారం జిల్లాకేంద్రంలోని లీలా గార్డెన్స్‌లో ఆదివాసీ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సభకు జెడ్పీచైర్‌పర్సన్ బడే నాగజ్యోతితో కలిసి లక్ష్మణ్‌బాబు హాజరై కృష్ణ ప్రసాద్ దంపతులును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌బాబు మాట్లాడుతూ..పొదెం కృష్ణ ప్రసాద్ మృదుస్వభావి అన్నారు. ఉపాధ్యాయ సంఘాలు, ఆదివాసీ సంఘాలు, ఏజెన్సీలో పొదెంకు మంచిపేరు ఉందని అన్నారు. అలాగే ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షుడు ముంజాల భిక్షపతిగౌడ్ మాట్లాడుతూ.. పొదెం జీవితం ఉపాధ్యాయ లోకానికి ఆదర్శనీయం అని అన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్‌నాయక్, ఎంపీపీలు శ్రీదేవిసుధీర్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, తెలంగాణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గల్లగట్టు సంజీవ, ఉద్యోగ సంఘాల జేఏసీ అధ్యక్షుడు మాడుగుల నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయ సంఘం జేఏసీ అధ్యక్షుడు మదుసూధన్, బాబురావు, హట్కర్‌సమ్మయ్య, ములుగు అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అన్నవరం రవికాంత్, కళాకాలు విజయ్, భిక్షపతి ఉన్నారు.

సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు



ములుగు: జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న అశోక్



వెంకటాపురం(కె)లో..

ములుగు: మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో కాంగ్రెస్ నేత సోనియా గాంధీ పాల్గొననున్న విజయభేరి సభకు ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులు ఆదివారం భారీగా తరలివెళ్లారు. ముందుగా ఆయా మండలానికి నాయకులు, కార్యకర్తలు జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. డీసీసీ అధ్యక్షుడు ఎల్లావుల అశోక్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. సుమారు 250 వాహనాల ద్వారా ములుగు నుంచి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవియాదవ్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ ఆయూబ్‌ఖాన్, మత్స్యకార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాలరవి, బ్లాక్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, బైరెడ్డి భగవాన్‌రెడ్డి, మండల అధ్యక్షులు ఎండీ చాంద్‌పాషా, అప్సర్‌పాషా, మైల జయరాంరెడ్డి, చిటమట రఘు, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): తుక్కుగూడలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభకు మండలం నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం తరలివెళ్లారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సెన్ ఆధ్వర్యంలో మండలం నుంచి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో రమణ, రమేష్, ఎంపీటీసీ గార్ల పాటి రవి, పార్థసారధి, తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న సభ్యులు

ఏటూరునాగారం: అనారోగ్యంతో మంచాన పడి కొట్టుమిట్టాడుతున్న కుటుంబానికి ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ దాతల సహకారంతో రూ.25 వేలను ఆదివారం అందించారు. మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన కోరుకొప్పుల సత్యం కేబుల్ ఆపరేటర్‌గా పనిచేస్తూ అనారోగ్యానికి గురయ్యాడు. అతడి భార్య ప్రైవేట్ పాఠశాలలో స్వీపర్‌గా పనిచేస్తుంది. వారికి పూట గడవక అనేక ఇబ్బందులు పడుతూ ఉండడంతో గమనించిన బ్లడ్ డోనర్స్ దాతల నుంచి వచ్చిన నగదును ఆ కుటుంబానికి అందించారు. బ్లడ్ డోనర్స్ సయ్యద్ వహీద్, సతీష్, సుమన్, అజారుద్దీన్, హరీష్, సంతోష్ పాల్గొన్నారు.